RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 359 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



- వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే మా లక్ష్యం
- కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తాము వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని వెల్లడి
- సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్

తాము అధికారంలోకి వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని, భూ భారతి తెచ్చామని వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.4.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇనుగుర్తి, దంతాలపల్లి, సీరోలులో తహసీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీతక్క, వేం నరేందర్ రెడ్డి, - మిగతా3లో



## ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

- సీజేపీ నిరసనలపై నిషేధానికి సుప్రీం నిరాకరణ
- సెప్టెంబర్ 5న కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనలపై నిషేధం కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీం నిరాకరణ
- ప్రతిఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడి
- విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఇతర విషయాలతో పాటు ఈ పిటిషన్‌ను కూడా సెప్టెంబర్ 10కి వాయిదా

# క్షణం విశ్రాంతి తీసుకోలేదు

- వెయ్యి రోజులుగా పనిచేస్తూనే ఉన్నా: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రతిపక్ష నాయకుడు పేదల కోసం ఒక్క గంట కూడా పనిచేయలేదు
- ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలి
- ఇందుకోసం జిల్లాల్లో బైక్ ర్యాలీలు, 6న హైదరాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేయాలి
- లేదంటే 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరుకావాలి
- ఎవరేం చేశారో చర్చిద్దాం.. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం
- మూసారాంబాగ్ హైలెవల్ వంతెన ప్రారంభ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెయ్యి రోజుల్లో తాను ఒక్క క్షణం కూడా విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తున్నానని ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ఈ వెయ్యి రోజుల్లో కనీసం ఒక్క గంటైనా పేదల కోసం పని చేశారా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని మూసారాంబాగ్ హైలెవల్ వంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం నిర్వహించిన సభలో కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సొమ్ముతో ఫాంహౌస్‌లో పడుకుంటే సరిపోతుందా అని మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్.. కొడుకు, అల్లుడు, కుటుంబ సభ్యులను మంత్రులు, ఎంపీలుగా చేసుకున్నారని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తన - మిగతా3లో



## నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం

- ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు
- ఇండియన్ నేవీలోకి అధికారికంగా చేరిన నిపుణ్ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్
- సముద్ర గర్భంలో క్లిష్టమైన ఆపరేషన్లకు పెరిగిన బలం
- సబ్‌మెరైన్ల రెస్క్యూలోనూ కీలకం
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెరిగిన నేవీ సామర్థ్యం

## దేశంలో మళ్లీ వరుణుడి బీభత్సం



- తెలుగు రాష్ట్రాలకు వర్షాల హెచ్చరిక
- ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు పలు రాష్ట్రాల్లో వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం, చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

## రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు




- నిబంధనలు సడలించే యోచనలో కేంద్ర ప్రభుత్వం!
- త్వరలో రక్షణ రంగంలోనూ విదేశీ పెట్టుబడుల ప్రవాహం
- నిబంధనల్ని సడలించే యోచనలో కేంద్రం ఉన్నటు విశ్వసనీయ వర్గాల సమాచారం
- 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 3 లక్షల కోట్లను చేరుకోవడమే లక్ష్యం!

# విదేశీ విద్య కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



- హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ క్యాంపస్‌లు
- లండన్, యూఎస్ యూనివర్సిటీలతో ఒప్పందాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- హైదరాబాద్‌లో విదేశీ వర్సిటీల క్యాంపస్‌ల ఏర్పాటుకు చర్యలకు నిర్దేశం
- గ్లోబల్ సమ్మిట్‌లో విద్య, క్రీడా సంస్థలపై ట్రాక్ ఏర్పాటుకు సూచన

హైదరాబాద్

హైదరాబాద్‌కు ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు రాబోతున్నాయి. అమెరికా, లండన్ వెళ్లకుండా మహానగరం నుంచే విదేశీ విద్య చదివే అవకాశం రానుంది. ఇటీవల లండన్, అమెరికా పర్యటనలో ప్రభుత్వం పలు యూనివర్సిటీలతో ఎంవోయూ చేసుకుంది. విదేశీ విద్యా సంస్థలతో ఒప్పందాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వివిధ యూనివర్సిటీలతో జరిగిన ఒప్పందాలు, చర్చలను అధికారులు సీఎంకు వివరించారు. అమెరికాలోని ప్రముఖ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, ఇంగ్లండ్‌లోని 17 స్వతంత్ర విద్యాసంస్థల సమాఖ్య, యూనివర్సిటీ ఆఫ్ లండన్... భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నాయి. నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. లండన్ స్కూల్ ఆఫ్ - మిగతా3లో



## మలేరియాపై భారత్ భారీ విజయం

- 10 ఏళ్లలో 80 శాతం తగ్గిన కేసులు..
- పదేళ్లలో 80 శాతం తగ్గిన మలేరియా కేసులు
- 80 శాతం తగ్గిన మలేరియా మరణాలు
- 155 నుంచి 33కు తగ్గిన సమస్యాత్మక జిల్లాలు
- 160 జిల్లాల్లో నమోదు కాని స్థానిక కేసులు
- 33 జిల్లాల్లోనే 64 శాతం కేసులు నమోదు



## ఫిర్యాదు చేయలేం.. కొత్త ఓటరుగా నమోదు చేసుకోలేం

- అందుబాటులో లేని 6, 7, 8 ఫారాలు
- ప్రింటింగ్ బాధ్యతలు ఈఆర్వోలకు
- పట్టించుకోని యంత్రాంగం
- మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్‌లో చేసుకోవాలంటూ సూచనలు
- పత్రాలు అందుబాటులో లేక ఓటర్ల ఇక్కట్లు
- ఆదేశాలు జారీ చేసినా అంతంతే

హైదరాబాద్

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో నోటీసులు, ఫిర్యాదులు, అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పునకు కావాల్సిన ఫారాలు 6, 7, 8 అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతి పోలింగ్ బూత్ అధికారి (బీఎల్‌వో) వద్ద ఈ పత్రాలను ఉంచాలని ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేసినా కూడా ఇది ఎక్కడా అమలు కావడం లేదు. నోటీసులతో పాటు ఇతర ఫారాల ప్రింటింగ్ బాధ్యతలను జిల్లాల వారీగా ఆయా జిల్లా ఎన్నికల అధికారులకు (డీఈవోలకు) రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయం - మిగతా3లో

మహాన్ న్యూస్

## పెళ్ళికుమారుని ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



కంచికచర్ల పట్టణం లో డోలు జయరాజు గారి కుమారుని వివాహానికి ముందు మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలసి వారి నివాసంలో పెళ్ళి కుమారుని ఆశీర్వదించి వారి కుటుంబ శుభాకాంక్షలు తెలియజేసారు...

## ప్రజావాణికి (70) ఫిర్యాదులు



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (70) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 47, ఇతర శాఖలకు 23, మొత్తం 70 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

## కేటీఆర్ గారి పిలుపుతో కుత్బుల్లాపూర్ లో ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం.







**మహాన్ న్యూస్ ఆగస్టు 31 విలేకరి కుర్ర రవీందర్ గౌడ్.** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పిలుపుమేరకు దుండిగల్ సర్కిల్ గండి మైసమ్మలోని బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ శ్రీ శాంబిపూర్ రాజు గారి ఆధ్వర్యంలో వెయ్యి రోజుల పాలనపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి బి ఆర్ ఎస్ ఎంఎల్ఏ శ్రీ కెపి వివేకానంద గారు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గారు ముఖ్య అతిధులుగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై చేపట్టాలని నిరసన కార్యక్రమాలు భవిష్యత్ కార్యాచరణ పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు బి ఆర్ ఎస్ సమర శంఖారావం--- నిరసన కార్యచరణ సెప్టెంబర్ ఒకటిన-- తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ విడుదల. సెప్టెంబర్ 2న నియోజకవర్గం కేంద్రాలలో ఆరు గ్యారెంటీలు అమలు వైఫల్యాలపై ధర్నాలు ప్రజలకు బాకీ కార్డుల పంపిణీ. సెప్టెంబర్ మూడున రైతు భరోసా రుణమాఫీ ఉచిత విద్యుత్తు తదితర సమస్యలపై రైతులతో సమావేశాలు. సెప్టెంబర్ 4న మహిళలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం హామీల అమలులో వైఫల్యాలపై మహిళలతో నిరసనలు సెప్టెంబర్ 5న నిరుద్యోగులు విద్యార్థుల ఫీజు రే మెంబర్స్ మెంట్ జాబ్ క్యాలెండర్ తదితర అంశాలపై ధర్నాలు ఆందోళనలు.
సెప్టెంబర్ 7---10 న ప్రజావాణి కేంద్రాల్లో వినతి పత్రాల సమర్పణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు. ఇక ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం కాంగ్రెస్ వైఫల్యాలపై సమరమే ధ్యేయం. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ అధికారులు నాయకులు కార్యకర్తలు మహిళా సంఘం నాయకురాలు అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం ఎమ్మిగనూరులో గ్రాండ్ సక్సెస్..



ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇంటింటికి తెలుగుదేశం.. పట్టణంలో ని 158 భూత్ లో ఈ రోజు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలో ని 16 వ వార్డు క్లస్టర్ 10 ఇంచార్జ్ దాదా సాహెబ్ టీడీపీ వార్డు ప్రధానకార్యదర్శి కెఎండి ఫరూక్ టీడీపీ కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి ని వారి స్పష్టంగా వివరించారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాండ్ సక్సెస్ అయిందని వారు స్పష్టంచేశారు

## 1,000 రోజులు గడిచినా కాంగ్రెస్ హామీల అమలు ఏది సబితా ఇంద్రారెడ్డి

**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం ఆగష్టు 31** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 1,000 రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు.
ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం కార్యక్రమాలు, సభలు, ప్రచార కార్యక్రమాలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. ప్రజలు మాత్రం తమ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. రైతులకు బీమా, రైతు సంక్షేమం పేరుతో హామీలు ఇచ్చినప్పటికీ వాటి అమలులో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. రైతు కుటుంబానికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు.
అదేవిధంగా కార్మికులు, పేదలు, మహిళలు, నిరుద్యోగులు, గ్రామీణ ప్రజలు సహా వివిధ వర్గాలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం గుర్తు చేసుకోవాలని అన్నారు. హామీల అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు.గతంలో ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన లబ్ధిదారుల జాబితాలను సేకరించి, సంబంధిత అధికారులకు అందించి, ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా కృషి చేశామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఓట్లు పొందిన తర్వాత వాటిని మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమే" అని ఆమె అన్నారు. ప్రజలకు వాస్తవ పరిస్థితిని తెలియజేయడానికి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు -- వాటి ప్రస్తుత పరిస్థితిపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం సభలు, సమావేశాలు నిర్వహించడం కాకుండా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో ప్రభుత్వం ప్రజల ముందుంచాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రభుత్వంపై ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజల తరఫున పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానాన్ని సవరించాలి

**జీవో నంబర్ 99ను రద్దు చేయాలి.. మాల మహానాడు డిమాండ్**




**మహాన్ న్యూస్,దుబ్బాక, ఆగస్టు 31:** జాతీయ మాల మహానాడు పిలుపు మేరకు 'హలో మాల.. చలో సెక్రటేరియట్' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రోస్టర్ విధానం వల్ల మాలలు, మాల నిరుద్యోగులు, విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని నాయకులు ఆరోపించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.జీవో నంబర్ 99ను రద్దు చేసి, రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు మాలలు ఉద్యమాన్ని కొనసాగిస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాలలు ఎంతో సేవ చేశారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు జరుగుతున్న అన్యాయాన్ని మాలలు మరచిపోరని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాల ఉద్యమకారులపై పోలీసులు లాఠీలతో దాడి చేసి, వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని నాయకులు ఖండించారు. ముషీరాబాద్, నాంపల్లి, గోల్కొండ, ఖైరతాబాద్ తదితర పోలీస్ స్టేషన్లలో ఉద్యమకారులను నిర్బంధించారని తెలిపారు. పోలీసుల చర్యలకు నిరసనగా రాష్ట్ర మాల మహానాడు పిలుపు మేరకు మంగళవారం మాల ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి కాల్వ నరేష్, రాష్ట్ర పొలిటికల్ బ్యూరో చైర్మన్ శ్రీరాములు, దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం, మాజీ అధ్యక్షులు ఆస ముత్యం, ఆస బక్కయ్య, బావాజీ రమేష్, ఆస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్బంగా తానూరు లో ఈ రోజు నుండి సప్త కార్యక్రమం ప్రారంభం



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం జులై 31** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరులో శ్రీ విట్టళేశ్వర ఆలయం లో రేపటి నుండి సప్త కార్యక్రమం ప్రారంభం కానుంది. 01-09-2026 నుండి 08-09-2026 వరకు సప్త కార్యక్రమం ఉంటుంది.శ్రావణమాసం సందర్భంగా సప్త తాళాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ సప్త తాళాల కార్యక్రమం లో తానూరు గ్రామ ప్రజలు పాల్గొనడం జరుగుతుంది అని శ్రీ విట్టళేశ్వర ఆలయ అర్చకులు సచిన్ పాటకు గారు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**బాధిత కుటుంభ సభ్యులను పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్**



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :31-8-2026 ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ఈ రోజు ముధోల్ మండలం చింతకుంట గ్రామా సర్పంచ్ గంగాధర్ గారి యొక్క తండ్రి గారైన గంగారం గారు ఇటీవల మృతి చేందడం జరిగింది,విషయం తెలుసుకున్న మోహన్ రావు పటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్ గారు వారి నివాసానికి వెళ్లి, కుటుంభ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని బాధిత కుటుంబానికి ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యం కల్పిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు,అదే విధంగా వీరితో మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్ గారు ,సంజు గారు గ్రామకార్యకర్తలు,వార్డ్ మెంబర్లు గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది. చైర్మన్ ,మోహన్ రావు ప్రజా ట్రస్ట్ బీజేపీ సీనియర్ నాయకులు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :31**-8-2026 ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు... గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తోందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు బాసర మండలంలోని దొడాపూర్, కిర్గుల్-బి, గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. దోడాపూర్ గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు భూమిపూజ చేశారు. అనంతరం కిర్గుల్-బి గ్రామంలో రూ.45 లక్షలతో చేపట్టనున్న మహిళా సమైఖ్య సంఘ భవనం, గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.అనంతరం బాసర మండల కేంద్రంలోని పాపహరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బాసరలో నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ద్వారకా నగర్ లో మల్టీపర్పస్ హాలు శంకుస్థాపన గౌరవ అతిథులు శ్రీ కొలను హనుమంత రెడ్డి, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్.




**మహా న్యూస్ ఆగస్టు 31 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** 284 వ డివిజన్ గణేష్ నగర్ పరిధిలోని ద్వారకా నగర్ లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణం సోమవారం 31 తేదీ ఆగస్టు న ఉదయం 11 గంటలకు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్. ఈ కార్యక్రమానికి అంచనా సుమారు ఇరవై ఒక్క లక్షల 50 వేల రూపాయలు వీటితోనే మల్టీపర్పస్ ఆలు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగినది ఈ నిధిని మంత్రివర్యులు శ్రీధర్ బాబు ద్వారా మంజూరు అయినవి. ఈ సందర్భంగా ద్వారక నగర్ కాలనీవాసులు మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిష్టా పల్లి సురేందర్ రెడ్డి గారు మోతి శ్రీనివాస్ గారు 284 వ డివిజన్ అధ్యక్షులు రాధాకృష్ణ, జాకీర్ ఖైయుం సుజాత రమేష్ రామ్ రెడ్డి అక్బర్ భగవాన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి రాజు కృష్ణ సంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విధ్వంస పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 31**
సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ఏడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరుబాటకు సిద్ధమైంది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు 'కాంగ్రెస్ 1000 రోజుల పాలన -- 420 మోసాలు' పేరుతో సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు చేపట్టనున్న ఏడు రోజుల నిరసన కార్యక్రమాలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏడు రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల నిర్వహణపై నాయకుల నుంచి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్ర గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఏడు రోజుల కార్యక్రమాల కార్యాచరణను నాయకులకు వివరించారు. ప్రజల తరఫున పోరాడే సమయం ఆసన్నమైంది: చింతా ప్రభాకర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల విధ్వంసక పాలనపై ప్రజల తరఫున పోరాడే సమయం ఆసన్నమైంది. అరచేతిలో వైకుంఠం చూపించినట్లు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది" అని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను కొనసాగించడంతో పాటు అదనంగా మరిన్ని ప్రయోజనాలు అందిస్తామని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఏడు రోజుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ' బాకీ కార్డులు ' రూపంలో కాంగ్రెస్ హామీలను ప్రతి గడపగడపకు చేరవేయాలని పిలుపునిచ్చారు. " రానున్నది మన ప్రభుత్వమే. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, కేసీఆర్ పాలన రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో ఉన్న లోటుపాట్లు మళ్లీ జరగకుండా చూసుకోవాలి" అని చింతా ప్రభాకర్ అన్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా తన గెలుపు కోసం పార్టీ అభ్యర్థులను గెలిపించిన నాయకులు, కార్యకర్తలు, ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. " నేను ఉద్దేశపూర్వకంగా ఎవరికీ పొరపాటు చేయాలని, ఎవరికైనా నష్టం లేదా కష్టం కలిగించాలని భావించే వ్యక్తిని కాదు. క్షేత్రస్థాయి నుంచి రాజకీయాల్లో, జీవితంలో పైకి వచ్చిన వ్యక్తిని. జీవితంలో నేను ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నానో నాకు తెలుసు. అలాంటి అవమానాలు ఎవరికీ జరగకూడదని నేను భావిస్తాను" అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. బాకీ కార్డులను గడపగడపకు చేర్చాలి: చంద్ర గౌడ్ నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్ర గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ 'బాకీ కార్డులు' ప్రతి గడపగడపకు అందించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అద్భుతంగా పనిచేశారని అభినందించారు. అదే స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా, అందరి భాగస్వామ్యంతో వారం రోజుల పాటు కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని, ఏడు రోజుల కార్యక్రమాల నిర్వహణలో సంగారెడ్డి జిల్లా ఆదర్శంగా నిలవాలని చంద్ర గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ఏడు రోజుల నిరసన కార్యక్రమాల వివరాలు సెప్టెంబర్ 2: తెలంగాణ భవన్‌లో లోగో ఆవిష్కరణ, ఏడు రోజుల కార్యక్రమాల ప్రారంభం, సాయంత్రం 6 గంటలకు ప్రెస్‌మీట్. నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ధర్నాలు, బాకీ కార్డుల పంపిణీ, 420 ఫీట్ల ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 3: వ్యవసాయ రంగ విధ్వంసం, నీటిపారుదల, విద్యుత్, యూరియా, రైతు బీమా తదితర అంశాలపై రైతు సదస్సులు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 4: వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సులు నిర్వహిస్తారు. మహిళలకు రూ.2,500, కేసీఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మి,



షాదీ ముబారక్, తులం బంగారం తదితర హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వంటావార్పు కార్యక్రమం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 5:విద్యార్థులు, యువతకు సంబంధించిన సమస్యలపై కార్యక్రమాలు చేపడతారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ తదితర హామీల అమలును కోరుతూ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు స్కూటీలు ఇవ్వాలన్న హామీని కూడా ఈ కార్యక్రమాల్లో ప్రస్తావించనున్నారు. సెప్టెంబర్ 6:పల్లెల విధ్వంసం, పట్టణాలు--గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, పట్టించుకోని పారిశుద్ధ్య పరిస్థితులకు నిరసనగా గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7: జిల్లా, మండల ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలుపై వినతిపత్రాలు మర్పించనున్నారు.సెప్టెంబర్ 8:జిల్లా కేంద్రంలో ఏడు రోజుల కార్యక్రమాలపై ప్రెస్‌మీట్ నిర్వహించి, అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించనున్నారు. సెప్టెంబర్ 10: ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు నిర్వహించే నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించనున్నారు. ఈ సమావేశంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, సీనియర్ నాయకులు హకీమ్, డాక్టర్ శ్రీహరి, మాజీ జడ్పీటీసీలు మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్ నివాసంలో ప్రజా సమస్యలు

--- వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.

**మేడ్చల్ విలేకరి కుర్ర రవీందర్ గౌడ్**
**మహాన్ న్యూస్ ఆగస్టు 31.**





కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ నివాసంలో పలు కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా అక్కడ సంబంధిత అధికారులు వివిధ శాఖల సంబంధిత అధికారులకు మాట్లాడి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా రోడా మేస్త్రి నగర్ డివిజన్ కు చెందిన పలువురు మహిళలు రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శ్రీశైలం గౌడ్ అన్నకు రాఖీలు కట్టి అన్నాచెల్లెల బంధాన్ని గుర్తు చేశారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా పరిపాలనలో గాను మహిళా హక్కుల రక్షణ గాని భంగం కలుగకుండా ఎల్లప్పుడు చురుకుగా పని చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.రకా నగర్ లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణం సోమవారం 31 తేదీ ఆగస్టు న ఉదయం 11 గంటలకు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులు కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్. ఈ కార్యక్రమానికి అంచనా సుమారు ఇరవై ఒక్క లక్షల 50 వేల రూపాయలు వీటితోనే మల్టీపర్పస్ ఆలు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగినది ఈ నిధిని మంత్రివర్యులు శ్రీధర్ బాబు ద్వారా మంజూరు అయినవి. ఈ సందర్భంగా ద్వారక నగర్ కాలనీవాసులు మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిష్టా పల్లి సురేందర్ రెడ్డి గారు మోతి శ్రీనివాస్ గారు 284 వ డివిజన్ అధ్యక్షులు రాధాకృష్ణ, జాకీర్ కైయుం సుజాత రమేష్ రామ్ రెడ్డి అక్బర్ భగవాన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి రాజు కృష్ణ సంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమనేని రాజేశ్వరరావు గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు చిన్నమనేని రాజేశ్వరరావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం చంద్రమనేని రాజేశ్వరరావు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సీనియర్ రాజకీయ నాయకుడు సిరిసిల్ల మాజీ శాసనసభ్యులు రాజేశ్వరరావు ఆరుసార్లు శాసనసభ్యులు గెలిచాడు 1957లో మొదటిసారి శాసనసభ్యులు ఎన్నికయ్యారు సిరిసిల్ల నియోజకవర్గం నుండి ఐదుసార్లు మెట్టుపల్లి నుండి ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందాడు ఇతని స్వస్థలం కరీంనగర్ జిల్లా వేములవాడ మండలం మారుపాక గ్రామం రాజేశ్వరరావు రాజకీయ జీవితం సిపిఐ పార్టీతో ప్రారంభం అయింది శాసనసభ్యుడు నియోజకవర్గం సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం వ్యక్తిగత వివరాలు 31 ఆగస్టు 1923 రోజున మారుపాక కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో జన్మించినాడు మరణము, 9 మే 2016 మరణస్థలం హైదరాబాద్ రాజకీయ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి ఇతర రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు పార్టీ తెలుగుదేశం పార్టీ జీవిత భాగస్వామి లలితా దేవి సంతానం ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు మతం హిందు జీవిత విశేషాలు కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులలో ఒకరైన చెన్నమనేని రాజేశ్వరరావు 31 ఆగస్టు 19 23 రోజున జన్మించినాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ ఎల్ఎల్బి పట్టా పొందాడు విద్యార్థి దశలోనే జాతీయోద్యమంలోనూ నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ పాల్గొన్నాడు 15 ఆగస్టు 1947 రోజున హైదరాబాద్లో జాతీయ జెండాను ఎగురవేశారు హైదరాబాద్ రాజ్య విమోచన అనంతరం కమ్యూనిస్టు పార్టీలో చేరి కమ్యూనిస్టు పిడిఎఫ్ తరఫున ఐదు సార్లు శాసనసభకు ఎన్నిక అయినాడు సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా సేవలు అందించాడు 1999లో టిడిపిలో చేరాడు తెలుగుదేశం పార్టీలో చేరి 2004లో శాసనసభ్యులుగా గెలుపొందాడు 2009లో ప్రత్యక్ష రాజకీయాల్లో నుంచి వైదొలిగి అతని కుమారుడు చెన్నమనేని రమేష్ బాబుకు టికెట్ ఇప్పించి గెలిపించాడు వ్యక్తిగత జీవితం ఇతని సోదరుడు చిన్నమనేని విద్యాసాగర్ రావు భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రముఖుడు కేంద్ర మంత్రిగా పనిచేశాడు ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్గా ఉన్నారు మరో సోదరులు చెన్నమనేని హనుమంతరావు జాతీయస్థాయిలో పేరు పొందిన ఆర్థికవేత్త రాజేశ్వరరావు కుమారుడు చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యునిగా పనిచేశాడు రాజేశ్వరరావు చిన్న కుమారుడు చెన్నమనేని వికాస్ వైద్య రంగంలో రేడియోలజిస్ట్ గా పేరు పొందాడు రాజకీయ జీవితం చిన్నమనేనిదమూడేలప్రాయంలోనే సిరిసిల్లలో జరిగిన నాలుగు ఆంధ్ర మహాసభలకు స్వచ్ఛంద సేవకులుగా హాజరయ్యాడు ఆయన స్కాలర్షిప్ సొసైటీ పేరుతో స్థాపించిన సంఘానికి కార్యదర్శిగా రాజకీయ జీవితం ప్రారంభించాడు రాజేశ్వరరావు క్విట్ ఇండియా ఉద్యమానికి మద్దతుగా విద్యార్థులను సమీకరించాడు ఆయన 1947 నాటికి అఖిల భారత విద్యార్థి సంఘ నాయకుడిగా ఎదిగి 1951లో కమ్యూనిస్టు ఉద్యమం సాగుతున్న సమయంలో రావి నారాయణరెడ్డి తో పాటుగా రాజేశ్వరరావును పోలీసులు అరెస్టు చేశారు చెన్నమనేని రాజేశ్వరరావు 1952లో ఆయన జైల్లో ఉన్న సమయంలో ఫెరోల్ పై మెట్టుపల్లి ఎమ్మెల్యేగా నామినేషన్ వేసేందుకు రాగా రెండు నిమిషాల సమయం ఎక్కువ అవడంతో నామినేషన్ను తిరస్కరించారు చొప్పదండి నుండి పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నిక అయ్యాడు ఆయన ఆ తర్వాత సిరిసిల్ల నియోజకవర్గం నుండి, 1967, 1978, 1985, 1994, 2004 లో వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు రాజేశ్వరరావు మూడు పర్యాయాలు శాసనసభలో, 1967, 1978, 1985లో, సిపిఐ ఫ్లోర్ లీడర్ గా సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా

**చెన్నమనేని రాజేశ్వరరావు**



చెన్నమనేని రాజేశ్వరరావు

**మాజీ శాసనసభ్యుడు**

పనిచేసినడు మరణము అనారోగ్యంతో అతను సోమవారం 9 మే 2016 రోజున తెల్లవారుజామున 3 గంటలకు సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో తుది శ్వాస విడిచాడు ఈరోజు చెన్నమనేని రాజేశ్వరరావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని బీసీ సేవకుడు మీ కర్నాటి

## త్రివేండ్రం ఆర్ వెంకట రామన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్

**ఆర్ వెంకటరామన్**



వీణా ఆర్. వెంకటరామన్, సరస్వతీ పూజ రోజు సమీపంలోని మావేలికర దేవి ఆలయంలో ప్రదర్శన ఇస్తున్నారు

**నేపథ్య సమాచారం**

ఈరోజు స్వర్గస్తులు ఆర్ వెంకట్రామన్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆర్ వెంకటరమణ జననము 31 ఆగస్టు 1938 మరణము, 5 జనవరి 2010 భారతదేశానికి చెందిన కర్ణాటక సంగీత ప్రక్రియకు చెందిన ఒక శాస్త్రీయ సంగీత విద్వాసుడు మరియు వీణా వాద్యకారుడు ఆయన వీణ వయొలిన్ వేణు త్రయంలో ఒక సభ్యుడు ఆ బృందంలోని ఇతర సభ్యులు లాల్గుడి జి జయరామన్ మరియు ఎన్ రమణి నేపథ్యం సమాచారం పుట్టింది 31 ఆగస్టు 1938 చరణ్ మహాదేవి తిరునల్వేలి తమిళనాడు భారతదేశం మూలం తమిళనాడు భారతదేశం మరణము, 5 జనవరి 2010 వయసు 71 సంవత్సరములు ఉల్వందూర్పేట తమిళనాడు భారతదేశంలో మరణించినాడు శైలులు కర్ణాటక సంగీతం మృత్తులు సంగీత కారిని వాద్య కారణి వీణ పరికరం వీణ తొలి రోజులు మరియు వ్యక్తిగత జీవితం వెంకట్రామన్ తల నాలుగవ వేట తన తండ్రి రామసుబ్బా శాస్త్రి మార్గదర్శకత్వంలో గాత్ర సంగీతంలో శిక్షణ మొదలుపెట్టాడు ఆ తరువాత వెంకట్రామన్ పద్మ విభూషణ్ కేఎస్ నారాయణస్వామి గారి శిష్యుడు అయ్యాడు అనంతరం ఆయన సింహం గుడి శ్రీనివాస అయ్యర్ మరియు సిఎస్ కృష్ణ అయ్యర్ల మార్గదర్శకత్వంలో తన గాత్ర సంగీతం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నాడు వెంకటరమన్ కెరీర్ ఐదు దశాబ్దాల పాటు సాగింది 1965 నుండి 1968 సంవత్సర మధ్యకాలం ఆయన లాల్ గుడి జి. జయరామన్ మరియు ఎన్ రమణీ లతో కలిసి ప్రసిద్ధి వీణ వేణు వయొలిన్ త్రయ కచేరీలలో భాగస్వామిగా ఉన్నాడు పర్యటన వెంకటరమణ 2001 నుండి 2005 సంవత్సరాల మధ్య విస్తృతంగా పర్యటించారు ఆయన ప్రదర్శనలు ఆస్ట్రేలియా ఫ్యాన్స్ వంటి ఇతర దేశాలలో జరిగాయి ఆయన ప్రదర్శనతో పాటు తన ఉపన్యాస ప్రదర్శనలకు కూడా బాగా ప్రసిద్ధి చెందాడు విద్యార్థులు మీనా మరియు గాత్ర ప్రదర్శనలకు అనేక మంది విద్యార్థులు గురువుగా ఉన్నారు ప్రిన్స్ రామ వర్మ పాత్ర మరియు వీణ శేష నమ్మిరాజన్ వీణ అయ్యర్ బ్రదర్స్ బాలకృష్ణ అవార్డులు, 1982 కొరకు కేరళ సంగీత నాటక అకాడమీ అవార్డు, సంగీత అకాడమీ అవార్డు షణ్ముఖ వడివు పురస్కారం 1990, మ్యూజిక్ అకాడమీ వారి చర్లపల్లి రంగారావు అవార్డు 1990, చిన్నముడు శ్రీనివాస అయ్యర్ ట్రస్ట్ ద్వారా సన్మానం 1999, సంగీత కళా ఆచార్య బిరుదును మ్యూజిక్ అకాడమీ ప్రధానం చేసింది 2009లో, మరణము సంగీత విద్వాసుడు మరియు అతని కుమార్తె జయశ్రీ 2010 జనవరి ఐదున ఉలువందూరుపేట వద్ద జరిగిన కారు ప్రమాదంలో మరణించినాడు వారి కారు జాతీయ రహదారిపై ఉన్న వంతెన పై ఉంది ఈరోజు త్రివేంద్రం ఆర్ వెంకట్రామన్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిలభారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని బీసీ పోరాటయోధుడు కర్నాటి

# ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలు

**జగిత్యాల కథలాపూర్ మహన్ న్యూస్**కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన తోగరి గంగారం తండ్రి గంగారం వయస్సు 75 సంవత్సరాలు అనునతడు రెండు కాళ్లు నడవలేని పరిస్థితి కలిగివున్న వికలాంగుడు ఎవరు లేని అనాధ ప్రతిరోజు బస్టాండ్ చుట్టుపక్కల ప్రాంతాలలో పాకుతూ వచ్చి అడుక్కుంటూ ఇంటికి వెళ్లేవాడు అదే క్రమంలో సోమవారం రోజున ఇంటికి వెళుతుండగా రోడ్డు దాటుతున్న సమయంలో టీఎస్ 21 టి 5152 నెంబర్ గల ఆర్టీసీ బస్సు డ్రైవర్ అందే శ్రీకాంత్ అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా బస్సు నడిపి గంగారం ను ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో గంగారం



రెండు కాళ్లకు తీవ్ర రక్త గాయాలయ్యాయని కథలాపూర్ గ్రామపంచాయతీ కారాబార్ మేరకు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్ఐ రవి కిరణ్ తెలిపారు.

మహాన్ న్యూస్

# ఆదిభట్ల నారాయణదాసు గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గీయ ఆదిభట్ల నారాయణదాసు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 31 ఆగస్టు 1864 రోజున మరణము, 2 జనవరి 1945 హరికథ కళాకారుడు సంగీతం సాహిత్యం నృత్యాల మేలవింపుతో హరికథ ప్రక్రియని సృజించి హరికథా పితామహ అనే బిరుదంతో ప్రఖ్యాతిగాంచారు సంస్కృత ఆంధ్రాలో అనేక రచనలు చేసిన రచయిత కవి బహుభాషా కోవిదుడు తాత్వికుడు తెలుగు నాటనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా హరికథ ప్రదర్శనలు ఇచ్చి ప్రజల మన్ననలు పొందిన కళాకారుడైన శ్రీమత్ అజ్జాడ పదాలు కలిపి శ్రీమధర్ జాడ నారాయణదాసు గురువులకు వందనములు చెప్పడం హరికథ ఆరంభంలో ఇప్పటికీ కళాకారులు పాటిస్తున్న సంప్రదాయం జననము 31 ఆగస్టు 1864 సూర్యనారాయణ అజ్జాడ గ్రామము బలిజపేట మండలము పార్వతీపురం మన్యం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశ మరణము, 2 జనవరి 1945 నివాస ప్రాంతం విజయనగరం ప్రసిద్ధ తెలుగు హరికథలు సాహిత్యం తండ్రి వెంకట చయనులు తల్లి లక్ష్మి నరసాంబ తొలి జీవితం 31 ఆగస్టు 1864 రోజున ఇప్పటి పార్వతీపురం మన్యం జిల్లా బలిజపేట మండలంలో ఉన్న అజ్జాడ మం లో లక్ష్మి నరసాంబ వెంకట చెయ నులు దంపతులకు జన్మించినాడు ఆయన అసలు పేరు సూర్యనారాయణ హరికథ కుదిగా ప్రసిద్ధి చెందాక ఆయన నారాయణదాసుగా ప్రఖ్యాతిగాంచాడు పేదరికం కారణంగా చిన్నతనంలో బడికి వెళ్లలేకపోయినా పద్యాలు శ్లోకాలు విని కంఠత పట్టి తిరిగివల్లించేవాడు కేవలం 5000 లక్షలప్రాయంలోనే భాగవతంలోని పద్యాలు ఎన్నో చెప్పేవాడట ఒకసారి వారి అమ్మగారు పిల్లవాడిని ఏదో గుంప గ్రామంలో ని సంగమేశ్వర పుణ్యక్షేత్రానికి తీసుకువెళ్లిందట అక్కడ పుస్తకాల కొట్టులో భాగవతం చూసి బాలదాసు అది కావాలి అని మారం చేస్తుంటే ఆ కొట్టు యజమాని భాగవతం నీకేమి అర్థమవుతుంది అన్నాడట అంతే ఆ కుర్రవాడు ఆపకుండా భాగవతంలోని పద్యాలు గడగడ చెప్పేశాడట అది చూసి ఆ కొట్టు యజమాని ఆనందంగా పిల్లవాడి కి ఆ పుస్తకం తో పాటు కొంత దక్షిణ కూడా ఇచ్చి పంపించాడట ఇది ఇలా ఉండగా ఒకసారి దాసు వాళ్ళ తాతగారింటికి వెళ్లడం జరిగింది అక్కడ అరుగు మీద కూర్చుని రాగయుక్తంగా పద్యాలు పాడుతూ ఉంటే అది చూసి వాళ్ళ తాతగారు ముచ్చటపడి తన దగ్గరే ఉంచుకుని సంగీతం నేర్పుతానని వాళ్ళ అమ్మగారికి చెప్పాడట దాంతో అప్పటిదాకా ఎటో సాగుతున్న నావకి చుక్కాని దొరికినట్ అయింది ఒకపక్క సంగీతం సాధన ఇంకో ప్రక్క విద్యాభ్యాసం ఇలా రెంటిని అతను ఎంతో నేర్పుగా సంభలించగలిగాడు చిన్న వయసులోనే తన 14వ ఏట ఒకటవ తరగతిలో చేరాడు వ్యక్తిత్వం వివాదాలు అంతేగాక నారాయణదాసు ఈసఫ్ కథలను నూరుగంటి పేరిట అనువదించి వీరేశలింగం ప్రచురణాలయానికి పంపగా ఆ గ్రంథ ప్రచురణను తొక్కి పట్టి ఆ మార్గంలోనే ఈసఫ్ కథలను తాను కూడా తెలుగు చేసి ముందుగా ప్రకటించాడు అది విద్యార్థులకు పాఠ్య గ్రంథమైంది తర్వాతే నూరుగంటి వెలుగు చూసింది అధ్యాపకునిగా 19 19 లో అప్పటి విజయనగరం మహారాజు స్థాపించిన శ్రీ విజయ రామ గాన నారాయణదాసును నియమించారు ప్రసిద్ధ వయొలిన్ విధ్వాన్సుడు ద్వారం వెంకట స్వామి నాయుడు ఈయనకు సహాధ్యాపకునిగా ఉన్నాడు ఎంతో ప్రముఖ కళాకారులు ఈ విద్యా సంస్థ నుండి ఆంధ్ర దేశానికి లభించారు వారిలో ఘంటసాల వెంకటేశ్వరరావు ఒకడు నారాయణదాసు ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలో చదువుకున్నామని చెప్పుకోవడం అప్పట్లో ప్రతిష్టాత్మకంగా భావించేవారు నారాయణదాసు హిందుస్తానీ బైరవి గారాలాపనను గురుదేవులు రవీంద్రనాథ్ ఠాగూర్ ఎంతగానో ప్రసంచించాడు ఈ విజయనగరం కళాశాల

అజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసు



హరికథా పితామహ

పాఠ్యాంశాలు శాంతినికేతన్లు ప్రవేశపెట్టబడ్డాయి ఈయన సకల కళా నైపుణ్యానికి ముచ్చటపడిన బ్రిటిష్ వారు ఆయనను నోబుల్ పురస్కారానికి నామినేట్ చేద్దామనుకున్నాడు కానీ నారాయణ ఒప్పుకోలేదట తన జీవితం మొత్తం తాను జన్మించిన తెలుగు గడ్డకి తన వంతు సేవ చేసి, 2 జనవరి 1945 రోజున మరణించినాడు ఈరోజు ఆదిభట్ల నారాయణదాసు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని బీసీ నాయకుడు కర్నాటి

## బియంత్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

బియంత్ సింగ్



12వ పంజాబ్ ముఖ్యమంత్రి

ఈరోజు స్వర్గస్తులు బియంత్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బియంత్ సింగ్ జననము 19 ఫిబ్రవరి 1922 రోజున జన్మించినాడు మరణము 31 ఆగస్టు 1995 రోజున మరణించినాడు భారతీయ రాజకీయ నాయకుడు 1992 నుండి 1995 వరకు పంజాబ్ 12వ ముఖ్యమంత్రిగా పనిచేశాడు 1995 ఆగస్టు 31న చండీగఢ్లో జరిగిన ఆత్మహత్య బాంబు దారిలో ఆయన హత్యకు గురి అయ్యాడు 12వ పంజాబ్ ముఖ్యమంత్రి పదవీకాలం 25 ఫిబ్రవరి 1992 నుండి 31 ఆగస్టు 1995 వరకు వ్యక్తిగత వివరాలు 19 ఫిబ్రవరి 1922 రోజున పటియాల జిల్లా పంజాబ్ రాష్ట్రం బ్రిటిష్ ఇండియా భారత దేశంలో జన్మించినాడు మరణము 31 ఆగస్టు 1995 వయస్సు 73 సంవత్సరములు చండీగఢ్ భారత్ మరణ కారణము హత్య రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి జస్వంత్ కౌర్ సంతానం తేజ్ ప్రకాష్ సింగ్ గురువన్నాల్ కౌర్ కళాశాల గవర్నమెంట్ కాలేజీ యూనివర్సిటీ లాహోర్ ప్రారంభ జీవితం లుధియానా జిల్లాలోని బిలాస్పూర్ సమీప గ్రామంలో జాట్ సిక్ కుటుంబంలో జన్మించినాడు ఆయన విద్యను గవర్నమెంట్ కాలేజీ యూనివర్సిటీ లాహోర్ లో పూర్తి చేశాడు 23 ఏళ్ల వయసులో సైన్యంలో చేరి రెండు సంవత్సరాల తర్వాత రాజకీయాలు సామాజిక సేవలోకి ప్రవేశించినాడు రాజకీయ జీవితం దేశ విభజన తర్వాత పంజాబ్ రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు 1960లో లూధియానా జిల్లా బ్లాకు సమితి చైర్మన్గా ఎన్నికయ్యాడు 1969లో స్వతంత్ర అభ్యర్థిగా పంజాబ్ శాసనసభకు ఎన్నికయ్యారు 1992లో పంజాబ్ శాసనసభ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు ఆయన పాలనలో పంజాబ్లో ఉగ్రవాద కార్యకలా పాలను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకున్నాడు మరణము 31 ఆగస్టు 1995 రోజున చండీగర్ కార్యాలయ సముదాయంలో బాంబు పేలుడు సింగ్ మరణించినాడు ఈ దాడిలో మరికొంతరు కూడా మరణించినారు ఈ హత్య దిలావర్ సింగ్ బబ్బర్ అని ఆత్మహతి దారి కారుడు బాధ్యుడిగా గుర్తించబడ్డాడు తరువాత బల్వంత్ సింగ్ రాజీనామాలు కూడా దోషిగా తేల్చారు 2012లో రాజు నాకు మరణదండన విధించబడింది అయితే తరువాత కేంద్ర ప్రభుత్వం ఆ శిక్షను నిలిపివేసింది 2015లో హత్యకు ప్రధాన సూత్రధారి అని భావించిన జటేదాన్ జగ్గర్ సింగ్ తార థాయిలాండ్లో అయ్యాడు వ్యక్తిగత జీవితం బియంత్ సింగ్ నమనారి సాంప్రదాయానికి అనుచరుడు ఆయన సమాంసాహారం మద్యం సేవించేవారు కాదు పంజాబ్లో నర్మారీ సమాజానికి ప్రభుత్వ భూములు కేటాయించారు ఆయన కుమారుడు తేజ్ ప్రకాష్ సింగ్ పంజా ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసినాడు మనవడు రన్వీత్ సింగ్ లోక్సభ సభ్యుడిగా పని చేసినాడు ఈరోజు స్వర్గీయ బియంతు సింగ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని బీసీ ఉద్యమ నాయకుడు మీ కర్నాటి

## తా రా గా జానకిరాణి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



స్వర్గీయులు తా రా గా జానకిరాణి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం తా రా గా జానకిరాణి రేడియో కళాకారిణి తెలుగు రచయిత్రి సంఘ సేవకురాలు జననము 31 ఆగస్టు 1936 రోజున మరణము 15 ఆగస్టు 2014 రోజున రేడియోలో పాటలు నాటికలు రూపకాలు వంటి ఎన్నో కార్యక్రమాలను రూపొందించిన చిన్నారులతో ప్రదర్శింప చేసి ఆలిండియా రేడియోలో నేటికీ రేడియో అక్కయ్యగా అందరి మధ్యలో మెదిలే వ్యక్తి మంచి రచయిత్రి సంఘసంస్కర్త కూడా ఆల్ ఇండియా రేడియోలో నేటికీ రేడియో అక్కయ్యగా అందరి మధ్యలో మెదిలే వ్యక్తి తుర గ జానకిరాణి గారు ఎందరో చిన్నారులు బాలనందంలో తమ కంఠం వినిపించడం వెనుక ఆమె ఉన్నారు పాటలు నాటికలు రూపకాలు వంటి ఎన్నో కార్యక్రమాలను ఆవిడ రూపొందించి వాటిలో చిన్నారులతో ప్రదర్శించ చేశారు ఎందరో బాల బాలికలకి పబ్లిక్ స్పీకింగ్ భయం పోయి మైకులో ధైర్యంగా మాట్లాడడానికి వారిలో సృజనాత్మకతను ఇలా ఎన్నో విషయాలకి బాలనందం ఒక వేదిక అయింది డాక్టర్లు లాయర్లు సినీ తారలు ఎన్ఆర్ఐలు ఒకరేమిటి ఎందరో ప్రముఖులు తమకు చిన్నతనంలో ఆకాశవాణిలో రేడియో అక్కయ్యతో ఉన్న అనుబంధం మర్చిపోలేరు నేటికీ ఆమెకు ఒక ఆత్మీయురాలుగా పలకరిస్తుంటారు జననము తురగా జానకిరాణి 31 ఆగస్టు 1936 రోజున కృష్ణాజిల్లా కోడూరు మండలం మందపాకల గ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశ మరణము 15 అక్టోబర్ 2014 మరణ స్థలము హైదరాబాద్ ఇతర పేర్లు రేడియో అక్కయ్య భర్త తార గ కృష్ణమోహన్ పిల్లలు ఉషా రమణి వసంత శోభ జననము ఈవిడ 31 ఆగస్టు 1936 రోజున కృష్ణాజిల్లా లోని కోడూరు మండలం మందపాకల గ్రామంలో జన్మించినారు వివాహము సంతానము ప్రముఖ జర్నలిస్ట్ తురగా కృష్ణమోహన్ గారితో 1959 లో వివాహం జరిగింది వీడికి ఇద్దరు కుమార్తెలు ఉషారమని వసంత శోభ 1974 అక్టోబర్ రెండవ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో కృష్ణమోహన్ మరణించినాడు రచయిత్రిగా 100కి పైగా కథలు రచించారు అవి మూడు సంపుటాలుగా వలిబడ్డాయి మూడు నవలలు ఐదు బాల సాహిత్యం మీద పుస్తకాలు వచ్చాయి అనువాద రచనలు కూడా మూడు వచ్చాయి ఆగమ్య గమ్య స్థానం అనే కథకి రాచకొండ విశ్వనాథం శాస్త్రిగారు అభినందిస్తూ ఉత్తరం రాశాడు ఆ కథ ఇంగ్లీషులోకి తర్జుమా అయ్యింది కూడా ఇప్పటికీ రచనలు కొనసాగుతున్న డాక్టర్ బంగారు పిలక గత సంపుటి కావాలి సంఘసంస్కర్తగా యూఎస్ఎఫ్ లోను ఎన్ సి ఆర్ టి ప్రభుత్వ శాఖల కోసం పనిచేసేటప్పుడు బాల జాగృతి బాజా అని కార్యక్రమం చేపట్టి 670 స్ట్రీట్ షోలు వీధి ప్రదర్శనలు చేశారు బాలల హక్కులు సమస్యలు బాల కార్మిక నిర్మూలన ఇత్యాది ఎన్నో విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సామాజిక స్పృహ ఉన్న విషయాలు సృజనాత్మక సందేశాలు పిల్లలు యువతీ యువకులు శిక్షణ పొంది ప్రదర్శించేవాళ్లు మా చేతి పంపు మా బింద నింపు అనే సోషల్ నెస్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది చివరి రోజులు గత కొంతకాలంగా మధుమేహ వ్యాధితో బాధపడుతున్న జానకిరాని 17 అక్టోబర్ 2014 బుధవారం సాయంత్రం పంజాగుట్ట లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు అవార్డులు, 2011 బాల సాహిత్య పరిషత్ ద్వారా బాలసాహిత్య రత్న అవార్డు, గృహలక్ష్మి స్వర్ణఖంకణం, తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం రెండుసార్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం, పింగళి వెంకయ్య స్మారక సత్కారం, అరవిందమ్మ మాతృమూర్తి అవార్డు, సుశీల నారాయణరెడ్డి సాహితీ పురస్కారం, ఆంధ్ర సారస్వత పరిషత్తులో పరిణిత వాణి గౌరవం, ఈనాడు అవార్డు, బాలబంధు, దక్షిణ మధ్య రైల్వే గౌరవ సత్కారం, ఇన్ని గౌరవాలు పొందిన రేడియో అక్కయ్య గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి నిరంతర ప్రజాసేవకుడు నిస్వార్థ బీసీ నాయకుడు మీ కర్నాటి

## సినీ దర్శకుడు బాపు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



ఈరోజు స్వర్గస్తులు సినీ దర్శకుడు చిత్రకారుడు బాపు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 15 డిసెంబర్ 1933 మరణం 31 ఆగస్టు 2014 తెలుగు నాట పేరన్నిక గన్న బహుముఖ ప్రజ్ఞశాలి బాపూ గీత బాపు వ్రాత తెలుగు వారి సంస్కృతిలో భాగమయ్యాయి బాపు చిత్రం ప్రచురించి అని తెలుగు పత్రికలు అరుదు ఆయన వేసిన కార్టూన్లు పుస్తకాల మొక్క చిత్రాలు లెక్కపెట్టడం కష్టం జననము సత్తిరాజు వెంకటలక్ష్మినారాయణ అసలు పేరు 15 డిసెంబర్ 1933 రోజున జన్మించినాడు మరణము 31 ఆగస్టు 2014 చెన్నైలో మరణించినాడు నివాస ప్రాంతం చెన్నై తమిళనాడు ఇతర పేర్లు బాపు వృత్తి చిత్రకారుడు కార్టూనిస్ట్ సినిమా దర్శకుడు మతం హిందూ భార్యవతి తండ్రి వేణుగోపాలరావు తల్లి సూర్యకాంతమ్మ విద్యారంగానికి ఈయన చేసిన సేవలు మరియు కృషి 1986 నుండి 1988 వరకు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారి కోరిక మేరకు ఆంధ్రప్రదేశ్లోని ప్రాథమిక స్థాయి విద్యార్థుల కోసం బాపు ముళ్లపూడి వెంకటరమణ పాఠ్యాంశాలను దృశ్య శ్రవణ మాధ్యమంలో నికి మార్చారు విద్యారంగంలో ఒక వినూత్న ప్రయత్నం గా ప్రారంభించారు బాపు వయోజన విద్య కోసం కూడా పాఠ్యాంశాలను నిషిద్ధపరిచారు బాలల దృష్టిలో ప్రపంచాన్ని ఎలా చూస్తారు బుడుగు పాత్రను సృష్టించారు తెలుగు సాహిత్యంలోనే ఒక మకుటాయ మానంగా నిలిచిపోయింది 1964లో బెంగుళూరులో జరిగిన యునెస్కో పిల్లల పుస్తకాలపై నిర్వహించిన సెమినార్ కి ప్రతినిధిగా పాల్గొన్నారు అదే సంవత్సరం చెన్నైలో యునెస్కో నిర్వహించిన పుస్తక ముఖచిత్ర రచన అంతర్ చిత్రాలను గీసే తర్ఫీజు ఇచ్చే కార్యక్రమానికి బాబుకి అప్పగించడం జరిగింది. 1960లలో ఫోర్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దక్షిణాది బుక్ ట్రస్ట్ కి చిత్ర రచన సలహాదారుగా సేవలు అందించాడు దక్షిణాదిలోని ప్రముఖ ప్రచురణ సంస్థలకు అనేక గ్రంథాలకు అవసరమైన చిత్రాలను చిత్రించగా వాటిలో ఐదింటికి ప్రభుత్వం బహుమతులను అందుకున్నాయి అదేవిధంగా పురాణ గాథలకు జానపద సాహిత్యానికి విస్తృతంగా బొమ్మను గీయడం జరిగింది ప్రచురణకు వెళ్లే ప్రతి తెలుగు రచయిత పుస్తకానికి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ మొదలుకొని నూతన రచయితల వరకు ప్రతి రచయితకు బాపు గీత అవసరం అయ్యింది దానిని వారు ఒక ఆదిత్యత గానే భావించారు ఎందుకంటే ఆయన చేతి నుండి జాలు వారిని చిత్రాలను విలువైనవేగాక తెలివైన భావ చిత్రాలుగా తీసుకొని వారు జీవితం గీసిన బాపు అసలు పేరు సత్తిరాజు వెంకటలక్ష్మి నారాయణ బాబు 15 డిసెంబర్ 1933 రోజున పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం కంతేరు లో వేణుగోపాలరావు సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించినాడు 1955 వ సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి లాయర్ పట్టా పుచ్చుకున్నాడు అదే సంవత్సరం ఆంధ్ర పత్రిక దినపత్రికలో వ్యంగ్య చిత్రకారునిగా చేరాడు 2014 ఆగస్టు 31 రోజున చెన్నైలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు ఈరోజు బాపు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యుడు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని బీసీ నాయకుడు కర్నాటి

## ఆరుద్ర గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



స్వర్గస్తులు ఆరుద్ర గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆరుద్ర తెలంగాణ పోరాట ఇతివృత్యంలో రాసిన తోమేవాహం 1949 కావ్యం చదివి ఇక నేను పద్యాలు రాయకపోయినా పర్వాలేదు అని మహాకవి శ్రీశ్రీ ప్రశంస పొందిన ఆరుద్ర 31 ఆగస్టు 1925 రోజున జన్మించినాడు మరణము, 4 జూన్ 19 98 రోజున మరణించినాడు పూర్తి పేరు భాగవతుల సదాశివ శంకర శాస్త్రి శ్రీ శ్రీ తరువాత యువతరం పై ఎక్కువ ముద్రపడిన కవిగా పేరు పొందిన ఆరుద్ర అభ్యుదయ కవి పండితుడు పరిశోధకుడు నాటక కర్త విమర్శకుడు ఇతని భార్య కే రామలక్ష్మి కూడా తెలుగు రచయిత్రి 31 ఆగస్టు 1925 రోజున విశాఖపట్నంలో జన్మించినాడు మరణము, 4 జూన్ 1998 వయసు 72 సంవత్సరములు మరణ కారణము మూత్రపిండాలు పనిచేయక ఇతర పేర్లు భాగవతుల సదాశివ శంకర శాస్త్రి వృత్తి, కవి , గేయ రచయిత, సాహితీవేత్త, కథకుడు, నవల రచయిత, విమర్శకుడు, పరిశోధకుడు, అనువాదకుడు, మతం హేతువాది భార్య, కే రామలక్ష్మి ఆరుద్ర 31 ఆగస్టు 1925 విశాఖపట్నంలో జన్మించినాడు విశాఖపట్నం ఎం వి ఎన్ కళాశాలలో ఉన్నత పాఠశాలలో తర్వాత విజయనగరంలో ఎం ఆర్ కళాశాలలో ఆరుద్ర విద్య అభ్యాసం చేశాడు క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో చదువుకు స్వస్తిపలికి 1943 నుండి 1947 మధ్య కాలంలో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్సులో గుమస్తాగా పనిచేశాడు ఆ తరువాత కొంతకాలం సంగీతంపై దృష్టి నిలిపాడు 1947 నుండి 1948లో చెన్నై నుండి వెలువడే వార పత్రిక ఆనంద వానికి సంపాదకుడిగా ఉన్నాడు ఈ పత్రిక శ్రీ శ్రీ చిత్తూర్ బాలాజీ ఆరుద్ర వ్రాసిన కవితలు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించాయి అభ్యుదయ రచయితల సంఘం అరసం వ్యవస్థాపకుల్లో ఒకడైన ఆరుద్ర ఆ సమస్త అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు ఆరుద్ర మహాకవి శ్రీశ్రీ గారికి వేలు విడిచిన మేనల్లుడు రచయిత చాగంటి సోమయాజులు చాసో మార్క్సిస్టు భావాలను నూరు పోశారని ఆరుద్ర కవితా ధోరణిలో శ్రీ శ్రీ ప్రభావం కొంతవరకు ఉందని సాహిత్య విమర్శకులు అంటారు పురస్కారాలు ఈయనకి 1985లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది ఈరోజు ఆరుద్ర గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎల్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి ఆలు పేరుగాని పోరాట యోధుడు మీ కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551